మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :273 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 04-03-2025 పేజీలు :4 వెల : 2రూ

# 14000 అంగన్ వాడీ పోస్టులకు ముహూర్తం ఫిక్స్...




హైదరాబాద్, మార్చి 3: తెలంగాణ రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క గుడ్‌న్యూస్ చెప్పారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో లక్ష మందితో సభ నిర్వహిస్తామని తెలిపారు. ఇదే రోజు 14,236 అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. మొత్తం పోస్టుల్లో అంగన్‌వాడీ టీచర్ పోస్టులు 6,399, హెల్పర్ పోస్టులు 7,837 ఉన్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై శనివారం మంత్రి సీతక్క సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. మార్చి 8న పరేడ్ మైదానంలో నిర్వహించే కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందిస్తామని, పలు రాష్ట్రాల్లో చేపట్టిన మహిళా సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనానికి ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. కాగా అంగన్‌వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు కనీసం ఇంటర్ పాసై ఉండాలన్న నిబంధన ఈసారి ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. అలాగే ఈ పోస్టుల భర్తీకి వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్లు నిండిన వివాహిత మహిళలు మాత్రమే అర్హులు. నోటిఫికేషన్ వచ్చాక ఆసక్తి కలిగిన వివాహిత మహిళలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

తెలంగాణ లాసెట్ 2025 దరఖాస్తులు ప్రారంభం.. పరీక్ష ఎప్పుడంటే?

తెలంగాణ లా కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు 2లో

## తెలుగు రాష్ట్రాలకు గుడ్‌న్యూస్..



తెలుగు రాష్ట్రాల మధ్య హైదరాబాద్-విజయవాడ హైవే తర్వాత ఎక్కువగా హైదరాబాద్-శ్రీశైలం హైవేపై రాకపోకలు సాగిస్తుంటారు. రాయలసీమ ప్రాంతానికి వెళ్లేవారితో పాటుగా.. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లేవారు ఈ హైవే పైనే వెళ్తుంటారు. ఈ రహదారిపై పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ మార్గాన్ని విస్తరించేందుకు డిసైడ్ అయ్యారు. 125 కిలోమీటర్ల పొడవుతో ఉన్న ఈ జాతీయ రహదారి.. నల్లమల ఫారెస్ట్ అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా వెళ్లనుంది. ఇందులో 62 కిలోమీటర్ల దూరం రెండు లేన్ల ఘాట్లతో ఇరుకుగా ఉంది. దీంతో ప్రస్తుతం వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకాలు ఎదురవతున్నాయి. ఈ ప్రాంతంలో టర్నింగ్‌ల కారణంగా.. వన్యప్రాణులు కూడా యాక్సిడెంట్ బారిన పడుతున్నాయి. దానికి తోడు హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి దూరం కూడా ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టారు. ఈ కారిడార్‌కు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రాజెక్ట్ వివరాలు.. 2లో

## రంగంలోకి మీనాక్షి నటరాజన్



హైదరాబాద్, మార్చి 03: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని

### రేవంత్ తప్పిదాల వల్లే ఆర్థిక సంక్షోభం..

## కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏడాది క్రితం చెప్పింది.. ఇవాళ అక్షరాలా నిజమైందని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్‌లో రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారని విమర్శలు చేశారు. 2లో



## ఏపీ ప్రభుత్వంపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ, మార్చి 03: కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. అనంతరం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు.

## పాలన చేతగాక రేవంత్ విమర్శలు: రఘునందన్

హైదరాబాద్, మార్చి 2 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో పాలన పడకేసిందని ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. పాలన చేతగాక సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలపై చేస్తున్నారని మండిపడ్డారు. తమకు, సీఎంకు మధ్య దూరం పెరిగిందంటూ రాష్ట్ర మంత్రులే చెబుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీ వెళ్లిన రేవంత్‌కు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. 2లో



## 14 వేల అంగన్‌వాడీ పోస్టులకు ముహూర్తం ఫిక్స్.. మంత్రి సీతక్క వెల్లడి

నిర్వహించే లాసెట్‌కు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఆలస్యంగా ప్రారంభమయ్యింది. మార్చి 1వ తేదీన సాయంత్రం 4గంటల తర్వాత దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. షెడ్యూల్ ప్రకారం ఆ రోజు మధ్యాహ్నం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభంకావాల్సి ఉండగా, ఉదయం నుంచే అభ్యర్థులు కంప్యూటర్ల ముందు పడిగాపులు కాశారు. దీంతో తొలిరోజు కేవలం 30 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. తెలంగాణ లాసెట్, పీజీఎల్‌సెట్ పరీక్షలు జూన్ 6వ తేదీన జరగనున్నాయి.

## తెలుగు రాష్ట్రాలకు గుడ్‌న్యూస్..

హైదరాబాద్ టు శ్రీశైలం రోడ్ వయా నల్లమల ఫారెస్ట్
మొత్తం 62 కిలోమీటర్ల మేర అభయారణ్యంలో 30 అడుగుల ఎత్తులో ఈ కారిడార్ నిర్మించనున్నారు.
ఈ రహదారి నిర్మాణానికి రూ.7,700 కోట్ల ఖర్చవుతుందని అంచనా
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బ్రాహ్మణపల్లి నుంచి శ్రీశైలం వరకు కారిడార్ వెళ్తుంది.
శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు, శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో ప్రత్యేక ఆకర్షణగా ఐకానిక్ వంతెనను కూడా నిర్మించనున్నారు.
ప్రాజెక్టు నిర్మాణానికి 370 ఎకరాల భూమి అవసరం.
వన్యప్రాణులకు ఇబ్బందులు లేకుండా.. వృక్ష సంపదకు నష్టం కలుగకుండా భూసేకరణకు అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.
ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తయి.. అందుబాటులోకి వస్తే.. ప్రయాణ ఇబ్బందులు దూరం
ప్రస్తుతం రాత్రి వేళల్లో అభయారణ్యంలో వాహనాలపై నిషేధం ఉంది. 30 అడుగుల ఎత్తులో ఉండే కారిడార్ వల్ల.. ఆ నిషేధాన్ని ఎత్తివేయవచ్చు.
30 అడుగుల ఎత్తులో కారిడార్ ఉండడం వల్ల.. వన్యప్రాణులకు రోడ్డు ప్రమాదాల నుంచి భద్రత కలుగుతుంది.
ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత శ్రీశైలం ప్రాంతం రవాణా, పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.
రోడ్డును విస్తరించాక ఎలివేటెడ్ కారిడార్ మీదుగా వాహనాలు 24 గంటలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. అయితే ఫ్లైఓవర్ మధ్యలో వాహనాలు ఎక్కి, దిగేలా ర్యాంపులు నిర్మించొద్దని అటవీశాఖ సూచించింది. లైటింగ్ అధికంగా ఉంటే వన్యప్రాణులకు ఇబ్బంది కలుగుతుందని ఎలివేటెడ్ కారిడార్‌పై రాత్రివేళ తక్కువ లైటింగ్ పెట్టాలని, నేషనల్ వైల్డ్‌లైఫ్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. మొత్తంగా హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లేవాళ్లతో పాటు, ఏపీకి వెళ్లేవాళ్లకు కూడా ఈ కారిడార్ వల్ల సమయం కలిసి వస్తుంది.

## రేవంత్ తప్పిదాల వల్లే ఆర్థిక సంక్షోభం.. కేటీఆర్ ఫైర్

దేశంలోనే అగ్రభాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారని కేటీఆర్ మండిపడ్డారు. గతేడాది 10 శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటని అన్నారు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసమని చెప్పారు. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభమని అన్నారు. ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరమని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసుకునే "చీకటి చరిత్ర" ఇదేనా..అని కేటీఆర్ ప్రశ్నించారు.

## పాలన చేతగాక రేవంత్ విమర్శలు: రఘునందన్

పేరుకు పీసీసీ అధ్యక్ష పదవి బీసీకి ఇచ్చారన్నారు. బీసీలకు సీఎం పదవి ఇవ్వాలని అధిష్ఠానానికి లేఖ రాయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు సూచించారు. మామునూరు విమానాశ్రయం గురించి మాట్లాడే అర్హత కాంగ్రెసకు లేదన్నారు. బీఆర్ఎస్ నుంచి నుంచి కాంగ్రెసలోకి వచ్చిన ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారని ఆయన చెప్పారు. వనపర్తిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరు ఆయన వ్యక్తిత్వాన్ని తగ్గించుకొని, సీఎం పీఠాన్ని అవమానించేలా ఉందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని వ్యక్తిగతంగా ఏకవచనంతో మాట్లాడటం, దూషించడం సరికాదన్నారు. గతంలో ఇలాంటి భాషను వాడిన కేసీఆర్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారో గమనించాలన్నారు.

## వాటర్ ట్యాంక్ ఎక్కి దూకుతానని బెదిరించబోయాడు..

తనను మద్యం వ్యాపారి వేధిస్తున్నాడని.. ట్యాంక్ పై నుంచి దూకుతానని బెదిరించాడు.. అప్పటికే మద్యం మత్తులో ఉన్నాడు.. దీంతో అందరూ అక్కడికి వచ్చి సముదాయించే ప్రయత్నం చేశారు.. పోలీసులు కూడా చేసుకున్నారు.. నచ్చజెప్పే ప్రయత్నం చేస్తుండగా.. మద్యం మత్తులో ఉన్న అతను.. ఒక్కసారిగా పట్టు తప్పి కింద పడిపోయాడు. అందరూ చూస్తుండగానే ఈ సంఘటన జరిగింది. చావు బతుకుల మధ్య..ఆ వ్యక్తిని పోలీసులు హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు.వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన యతిరాజు చంద్రశేఖర్ అనే వ్యక్తిని మద్యం వ్యాపారి కులం పేరుతో తిట్టాడు.. దీంతో తాను చనిపోతానని అక్కడినుంచి వెళ్లాడు.. అనంతరం స్థానిక జవహర్ నగర్‌లో సింగరేణి స్టేడియం ప్రక్కన గల ప్రధాన వాటర్ ట్యాంకు పైకి ఎక్కి దూకుతానని హెచ్చరించాడు. దీంతో స్థానికులు తండోపతండాలుగా అక్కడికి చేరుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.. ఈ క్రమంలోనే.. గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు సైతం చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నం కూడా చేశారు.

# రంగంలోకి మీనాక్షి నటరాజన్

సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు. ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు.
ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు. ఆమె స్థానంలో మీనాక్షి నాటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే.


## మాదాపూర్ లో నూతన ఆర్యవైశ్య భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : తెలంగాణ రాష్ట్రంలో అన్ని కుల సంఘాల వారికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి హౌ ప్రభుత్వం కృషి చేస్తోందని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని హౌఅయ్యప్ప సొసైటీ లో హౌశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి హౌఆర్యవైశ్య సంఘం మాదాపూర్ వారి నూతన కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హౌమాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం వారు హౌచిన్న చిన్న సమావేశాలు నిర్వహించుకోడానికి ఈ భవనం హౌఎంతగానో ఉపయోగపడుతుందని, సంఘం సమావేశాలు, కుటుంబ సభ్యులతో కలిసి చర్చించుకోవడానికి అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సంఘం కార్యాలయం హౌనిర్మించుకోవడం అభినందనీయమని పీఏసీ హౌచైర్మన్,ఎమ్మెల్యే హౌగాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ హౌనాయకులు మామిడల రాజు, ఆర్యవైశ్య సంఘం హౌప్రెసిడెంట్ బీ– కొక్కల్ల బాల్ రాజు గుప్తా, జనరల్ సెక్రటరీ:– కొండూరు మురళి గుప్తా ,కోశాధికారి:–దొడ్ల సుధాకర్ గుప్తా ,మండల మాజీ ప్రెసిడెంట్ గోలి రాజు, లింగం గుప్తా,శ్రీనివాస్ గుప్తా, బద్దం భాస్కర్ గుప్తా, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## సీసీ రోడ్డు పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మియాపూర్ డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.సోమవారం మియాపూర్ డివిజన్ హౌశ్రీల గార్డెన్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్‌హౌ మాట్లాడుతూ హౌడివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో హౌ సీసీ రోడ్లు వేస్తున్నామని అన్నారు.హౌ డివిజన్ లో హౌమౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, సీసీరోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు,పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే హౌఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ ను అన్ని రంగాలలో హౌఅభివృద్ధి చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ హౌసంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్,స్థానిక నాయకులు సంతోష్, నరేష్ నాయక్, కాలనీ వాసులు ఫణి కుమార్, చేతన్ కుమార్, గోపాల్,జశ్వంత్, నాగేశ్వరావు, ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవు

### జిల్లా ప్రత్యేక అధికారి శంకర్

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 3: గురుకులంలో సమయపాలన పాటించని టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందిపై చర్యలు తప్పవని సూర్యాపేట జిల్లా ప్రత్యేక అధికారి శంకర్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాలను స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఉదయం ఎనిమిది గంటల 15 నిమిషాలకు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి మొత్తం 36 మంది సిబ్బంది పనిచేస్తుండగా కేవలం 5 హాజరైనట్లు మిగతావారు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్ తేజస్ నందనాల్ పవర్ కి ఫోన్ లో ఫిర్యాదు చేయగా తక్షణమే నన్ను గురుకులాను సందర్శించి పూర్తి రిపోర్టును తెలియపరచవలసిందిగా కోరగా, పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నట్లు తెలుపుతూ మొత్తం గురుకుల పాఠశాల కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది 36 మంది ఉన్నారు. వీరిలో ఐదుగురు సెలవుల్లో ఉండగా, రాత్రి డ్యూటీలో ఉన్న ఇరువురు లేటుగా వచ్చారు. మిగతావారు సుమారు 18 మంది సమయపాలన పాటించకుండా ఉన్నట్లు పేర్కొన్నారు. వారిలో అపర్ణ , నీలా రాణి భవాని న ,అమరావతి ,జీవిత భవాని, నాగరాణి, స్వప్న రాణి, విజిత, అమృత, సరిత ,స్వరూప నాగమణి , సలీం, వేణుగోపాల్ సహా జిల్లా, రాష్ట్ర సొసైటీ అధికారులకు నివేదిక పంపనట్లు తెలిపారు. సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ అరుణ పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే మందుల



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 3: నూతనకల్ మండల పరిధిలోని గుండ్లసింగారం గ్రామా నిరుపేద కుటుంబానికి చెందిన ఆసిమా అనారోగ్యంతో బాధపడుతుండగా అట్టి విషయాన్ని తెలుసుకున్న తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి వైద్య ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఆసిమా ఇద్దరి పిల్లల చదువులకు సహకరిస్తామని భరోసా ఇచ్చి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన బాలికల గురుకులాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్






నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 3: తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల మరియు కళాశాలను తుంగతుర్తి శాసనసభ్యులు మందల సామెల్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సుమారు 600 మంది విద్యార్థినీలు ఈ యొక్క గురుకులంలో విద్యనభ్యసిస్తున్నారు. వీరికి విద్యను బోధించడానికి 36 మంది టీచర్లు ఉండగా వారిలో కేవలం ఐదుగురు టీచర్లు మాత్రమే విధులకు హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిలో ఐదుగురు టీచర్లు సెలవులో ఉండగా ఇద్దరూ రాత్రి డ్యూటీ చేసి లేటుగా వచ్చారు మిగతావారు సమయపాలన లేకుండా విధులకు హాజరు కాలేనందు వల్ల ఇట్టి విషయాన్ని పై అధికారులకు తెలియజేశారు. సమయపాలన లేకుండా విధులకు హాజరవుతున్న టీచర్లపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వంట గదిలో ఉన్న నిత్యవసర వస్తువులను పరిశీలించారు. మెను ప్రకారం భోజనం అందించాలని విద్యార్థులకు అందించే భోజనంలో ఎలాంటి అవకతవకలు జరిగిన నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సుంకరి జనార్ధన్ గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అరుణ కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్ చెరువు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 22 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 3, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 12, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 4 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యతగా భావించి క్షేత్రస్థాయి పరిశీలనలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు. చందానగర్ సర్కి కార్యాలయంలో డిసి మోహన్ రెడ్డి ఆయా విభాగాల అధికారులతో ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.

## ఆవిర్భావ సభ అదిరి పోవాలంటున్న జనసేన..

ఈసారి ఆవిర్భావ సభ మామూలుగా ఉండకూడదు..! తెలుగు రాష్ట్రాల్లో హాట్‌టాపిక్‌గా మారాలంటూ.. జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు జనసేన నేతలు. కాకినాడలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరగబోయే సభకు.. ఆంధ్రప్రదేశ్ తోపాటు తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుంచి జనసేన శ్రేణులు ఉవ్వెత్తున తరలిరావాలంటూ పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందన్నారు జనసేన నేతలు. ఇప్పటికే పిఠాపురం శివారు చిత్రాడలోని సభాస్థలిని పరిశీలించారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రధాన వేదిక నిర్మాణం, గ్యాలరీల ఏర్పాటు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగాలకు సంబంధించి సూచనలు చేశారు. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తరువాత జరిగే ఈ వేడుకలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం ఏర్పాట్లపై ఆరా తీస్తున్నారు. కాకినాడ జనసేన నేతలకు కీలక సూచనలు చేశారు.

## ఎండిన పంట పొలాలను సర్వే చేయించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### సిపిఎం ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ): దేవర్పుల మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం తాసిల్దార్ కు అందజేశారు ఈ సందర్భంగా, రమేష్ మాట్లాడుతూ ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంతమంది రైతులు నష్టపోయారని గుర్తించి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలం వెలదీస్తుందన్నారు. నవబుపేట రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసి రైతుల పంటలకు నీరు అందించాలని కరెంటు నిరంతరం అంతరాయం లేకుండా చూడాలని. రిజర్వాయర్ నుండి నీటిని చెరువులు కుంటలు నింపితే రైతుల పంటలు ఎండిపోయేవి కాదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని రైతు భరోసా సాగు చేస్తున్న భూములకు ఇవ్వాలన్నారు. రైతు రుణమాఫీ 2014 నుండి 2023 లోపు రైతులందరికీ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ల నుండి నీరును అందించి రైతుల పంటలు ఎండిపోకుండా చూడాలని లేనియెడల రైతులను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, కాసర్ల మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీరూ టెన్త్ పాసైయ్యారా? రాత పరీక్ష లేకుండానే 21,413 తపాలా ఉద్యోగాలు..

ఎలాంటి నియామక పరీక్ష లేకుండా కేవలం పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిళ్లలో భారీగా ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. ఈ మేరకు తపాలా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్-2025) ప్రకటన విడుదలైంది. దేశ వ్యాప్తంగా మొత్తం 21,413 గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) ఉద్యోగాలను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనున్నారు. ఇక తెలుగు రాష్ట్రాల్లోనూ భారీగా ఖాళీలు ఉన్నాయి. పదో తరగతి మార్కుల ఆధారంగా బీపీఎం, ఏబీపీఎం, డాక్ సేవక్‌లుగా ఎంపిక చేయనున్నారు. అలాగే మార్చి 3, 2025 నాటికి 18 నుంచి 40 ఏళ్ల వయసు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు గరిష్ఠ వయసు సడలింపు వర్తిస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు, మహిళలకు, దివ్యాంగులకు, ట్రాన్స్‌జెండర్ అభ్యర్థులు ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. జనరల్ అభ్యర్థులు రూ. 100 చెల్లించాలి. గణితం, ఆంగ్లం, స్థానిక భాషల్లో తప్పని సరిగా నైపుణ్యం ఉండాలి. ఆయా పోస్టులను బట్టి సుమారు రూ. 10 నుంచి రూ. 29 వేల వరకు జీతం పొందవచ్చు. తపాలా శాఖలో ఈ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే వారు మార్చి 3వ తేదీ రాత్రి 11 గంటల 59 నిమిషాల వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు తుది గడువులోగా ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఫోన్ నంబర్, మెయిల్ ఐడీ, వ్యక్తిగత వివరాలతో ముందుగా రిజిస్టర్ చేసుకోవాలి. పదో తరగతి మార్కులు, ఆధార్‌కార్డు, ఫొటోలు, అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దరఖాస్తు పూర్తిచేసిన అనంతరం జిల్లాలో ఉన్న ఖాళీల ప్రకారం ప్రాధాన్యత ఇస్తే మీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగుస్తుంది. మార్చి 6, 2025 నుంచి మార్చి 8, 2025 వరకు దరఖాస్తు సవరణలకు అవకాశం ఉంటుంది.

## అసెంబ్లీ సమావేశాల్లో మెగా డీఎస్సీపై మంత్రి లోకేశ్ కీలక ప్రకటన..

అమరావతి, మార్చి 3: ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై గత ఏడాది జూన్ నుంచి కూటమి సర్కార్ ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా పాఠశాలల్లో ప్రహరీల నిర్మాణం, డీఎస్సీపై సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ.. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరలోనే ప్రకటన విడుదల చేస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్ల ప్రహరీ గోడలను పూర్తిచేయాలంటే రూ. 3 వేల కోట్లు ఖర్చు అవుతుందని, మన బడి-మన భవిష్యత్తు నినాదంతో ఉపాధి హామీ కింద దశల వారీగా వాటిని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పాఠశాలల్లో, విద్యా సంస్థల్లో 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే క్యాంపెయిన్‌ను ప్రభుత్వం చేపట్టిందని, ప్రతి పాఠశాల, కాలేజీల్లో ఈగల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ఇచ్చిన స్టార్ రేటింగ్ ఆధారంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు వేస్తున్నామని మంత్రి లోకేష్ వివరించారు.

# సినిమా



## సూర్య నయా సినిమానుంచి క్రేజీ అప్డేట్..

స్టార్ హీరో సూర్య నటిస్తున్న లేటెస్ట్ మూవీ కంగువ. సూర్య ఎన్నో డిఫరెంట్ మూవీస్ చేశాడు. ఎన్నో ప్రయోగాత్మక సినిమాలు చేశాడు సూర్య. అలాగే ఇప్పుడు కంగువ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాలో సూర్య రెండు డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించి మెప్పించాడు. కంగువ సినిమా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లు దాటేసింది. దాదాపు 350 కోట్లకు పైగా ఖర్చుతో తెరకెక్కిన ఈ సినిమా 100 కోట్ల వసూళ్లను రాబట్టింది. సూర్య రాబోయే చిత్రాల్లో రెట్రో, సూర్య 45 ఉన్నాయి. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్న సినిమా చిత్రం 'రెట్రో'. ఈ సినిమాలో సూర్యకు జోడీగా నటి పూజా హెగ్డే నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ పూర్తిగా పూర్తయింది. అలాగే పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. దీని తరువాత దర్శకుడు ఆర్.జె. బాలాజీ దర్శకత్వం వహించిన 45వ చిత్రంలో సూర్య నటిస్తున్నాడు.ఈ చిత్రంలో సూర్య సరసన నటి త్రిష కృష్ణన్ నటిస్తోంది. ఈ చిత్రంలో సూర్య, త్రిష న్యాయవాదులుగా నటిస్తున్నారని టాక్ వినిపిస్తుంది. యాక్షన్, క్రైమ్, రొమాన్స్ కలగలిసిన కథాంశంతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు బాలాజీ. ఇంతలో, ఈ సినిమా షూటింగ్ కోయంబత్తూరులోని పొల్లాచ్చి ప్రాంతంలో జరుపుకుంది. ఇప్పుడు సూర్య నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని "రామోజీ ఫిల్మ్ సిటీ"లో జరుగుతోంది. సూర్య సినిమా 45 షూటింగ్ వీడియోను ఆర్జే బాలాజీ విడుదల చేశారు.దర్శకుడు ఆర్.జె. బాలాజీ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ఈ పోస్ట్‌లో, బాలాజీ ప్రొజెక్టర్ ముందు కూర్చున్న బాలాజీ చిత్రం ఉంది. అలాగే, సూర్య 45 ఈ పోస్ట్ దిగువన "షూటింగ్ మోడ్ ఆన్" అని రాసింది. ఆయన దర్శకత్వంలో ఇది మూడో సినిమా కాబట్టి, దీనికి ప్రజల నుండి అద్భుతమైన స్పందన వస్తోంది. ఆయన గతంలో ముక్కుతి అమ్మన్, వీతుల విశేష వంటి చిత్రాలకు దర్శకత్వం వహించడం గమనార్హం. సూర్య 45 మంచి విజయాన్ని అందుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## కిడ్నీలో రాళ్లు వేధిస్తున్నాయా..? అయితే పొరపాటున కూడా ఇవి తినకండి..!




ప్రస్తుత రోజుల్లో ఆహారపు అలవాట్లు, జీవనశైలి మార్పుల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలతో పాటు మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం కూడా సాధారణమైపోయింది. ఈ సమస్య ఏర్పడితే తీవ్రమైన నొప్పిని కలిగించడంతో పాటు, శరీరంలోని ఇతర అవయవాలపై ప్రభావం చూపించగలదు. శరీరంలోని వ్యర్థాలను తొలగించేందుకు మూత్రపిండాలు ఎంతో కీలకమైనవి. కానీ కొన్ని మినరల్స్ శరీరంలో ఎక్కువ సార్లు పేరుకుపోతే అవి రాళ్లుగా మారుతాయి. వీటిని తగిన సమయంలో గుర్తించి సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే కడుపు భాగంలో తీవ్రమైన నొప్పి ఉంటుంది. కొన్నిసార్లు ఈ నొప్పి వెనుక భాగానికి వ్యాపించగలదు. మూత్ర విసర్జన సమయంలో మంట అనుభవించడంతో పాటు, ఎర్రటి లేదా గులాబీ రంగు మూత్రం రావడం కూడా ఈ సమస్యకు సంకేతంగా చెప్పవచ్చు. తరచూ మూత్రానికి వెళ్లాలనిపించడం, వాంతులు, నలత, జ్వరం వంటి లక్షణాలు కనిపించవచ్చు. వీటిని గమనించి తొందరగా చికిత్స తీసుకోవడం ముఖ్యం.కిడ్నీలో రాళ్లు ఉన్నవారు కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను తీసుకోవడం వల్ల సమస్యను తగ్గించుకోవచ్చు. తులసి ఆకులు శరీరంలోని యూరిక్ యాసిడ్ స్థాయిని అదుపులో ఉంచేందుకు సహాయపడతాయి. రోజుకు కనీసం 10-12 గ్లాసుల నీటిని తాగడం ద్వారా మూత్రపిండాల్లో పేరుకుపోయిన రాళ్లు సహజంగా బయటకు వెళ్లిపోతాయి. నిమ్మరసం కూడా మూత్రపిండాల్లో రాళ్లను కరిగించేందుకు ఉపయోగపడుతుంది. దీనిలో ఉండే సిట్రిక్ యాసిడ్ మూత్రంలో కాల్షియం పేరుకుపోవడం తగ్గించి రాళ్లు ఏర్పడకుండా కాపాడుతుంది.ఇలాంటి సమస్యలు ఉన్నవారు కొన్ని ఆహారాలను పూర్తిగా మానేయడం అవసరం. ముఖ్యంగా మాంసాహారాన్ని అధికంగా తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్ల సమస్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది. గుడ్లు, చేపలు, చికెన్, మటన్, పెరుగు వంటి పదార్థాలను తక్కువగా తీసుకోవడం మంచిది. అలాగే కూల్ డ్రింక్ లను తాగడం వల్ల శరీరంలో ఫాస్ఫోరిక్ యాసిడ్ పెరిగి రాళ్ల సమస్య మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఉప్పును అధికంగా తీసుకోవడం మూత్రపిండాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. సోడియం అధికంగా చేరడం వల్ల మూత్రపిండాల్లో మినరల్స్ పేరుకుపోయి రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. విటమిన్ %జ% అధికంగా ఉండే ఆహారాలను కూడా తగ్గించడం మంచిది. పాలకూర, రేగు పండ్లు, డ్రై ఫ్రూట్స్, టీ వంటి వాటిలో ఆక్సలేట్ అధికంగా ఉండడం వల్ల రాళ్లు త్వరగా ఏర్పడే అవకాశం ఉంది. కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే సరైన ఆహారపు అలవాట్లు పాటిస్తూ రోజువారీ నీటి మోతాదును పెంచుకోవడం మంచిది. వీటితో పాటు క్రమం తప్పకుండా వైద్యుల సూచనలు పాటించడం ద్వారా ఈ సమస్యను నివారించుకోవచ్చు.

## భారత్‌లో షోరూమ్ కోసం టెస్లా ఏర్పాట్లు.




అమెరికా ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ టెస్లా ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో తన మొదటి షోరూమ్‌ను ప్రారంభించడానికి ఒప్పందాన్ని చేసుకోనుందని పలు నివేదికల వెల్లడిస్తున్నాయి. బీకేసీలో ఒక వాణిజ్య టవర్‌కు సంబంధించిన గ్రౌండ్ ఫ్లోర్లో టెస్లా 4,000 చదరపు అడుగుల స్థలంలో తన కారు మోడళ్లను ప్రదర్శిస్తుందని ఆస్తి మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దీని కోసం అద్దె దాదాపు రూ.35 లక్షలకు దగ్గరగా ఉంటుందని వివరిస్తున్నారు. లీజు ఒప్పందం ఐదు సంవత్సరాల పాటు ఉంటుందని, అలాగే టెస్లా ఢిల్లీలోని ఏరోసిటీ కాంప్లెక్స్‌లో రెండో షోరూమ్‌ను ప్రారంభించే అవకాశం ఉందని చెబుతున్నారు. టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్ వాషింగ్టన్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కలిసిన కొన్ని వారాల తర్వాత లీజును ఖరారు చేశారు. అలాగే భారతదేశంలో ఉద్యోగుల రిక్రూట్‌మెంట్‌కు చర్యలు తీసుకున్నారు. తాజా ఘటనలో నేపథ్యంలో టెస్లా కొన్ని నెలల్లో భారత్‌లో లాంచ్ అవుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. భారత్ యుఎస్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత ప్రభుత్వం దిగుమతి చేసుకున్న వాహనాలపై 110 శాతం సుంకాన్ని విధిస్తుండగా ట్రంప్ ఈ స్థాయి సుంకాలు విధించడాన్ని ఆక్షేపించారు. ఇటీవలి ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ అధిక సుంకాలను నివారించడానికి టెస్లా భారతదేశంలో ఫ్యాక్టరీని నిర్మిస్తే అది అమెరికాకు నష్టం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచంలోని ప్రతి దేశం అమెరికాను వినియోగించుకుంటుందని, కానీ ఆయా దేశాలు సుంకాల విషయంలో అమెరికాకు ఎలాంటి రిబేట్‌లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న సుంకాల నేపథ్యంలో భారత్‌లో టెస్లా కారు అమ్మడం సాధ్యం కాదని వివరించారు. అమెరికా ఆందోళనల నేపథ్యంలో భారత్‌లో పన్ను విధానం సమీక్షించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## లారెస్ వరల్డ్ కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు రిషబ్ పంత్ నామినేషన్.



భారత క్రికెట్ జట్టు వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ జీవితాన్ని మార్చిన ఘోర ప్రమాదం నుంచి తిరిగి నిలిచి మైదానంలో తన మునుపటి జోరును ప్రదర్శిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు. ఈ అత్యంత సాహసోపేతమైన తిరిగి రావడం కారణంగా పంత్ 2025 లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డుల్లో 'కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్' విభాగానికి నామినేట్ అయ్యాడు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానోత్సవం ఏప్రిల్ 21న స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో జరగనుంది. 2022 డిసెంబర్ 30న ఢిల్లీ నుండి తన స్వస్థలం రూర్కీకి కారులో వెళ్తూ రిషబ్ పంత్ ప్రమాదానికి గురయ్యాడు. అతని కారు వేగంగా వెళ్తూ డివైడర్‌ను ఢీకొట్టి పూర్తిగా దగ్ధమైంది. అయితే, అదృష్టవశాత్తూ ఒక ట్రక్కు డ్రైవర్ సహాయంతో రిషబ్ పంత్ ప్రమాద స్థలంనుంచి బయటపడగలిగాడు.అతను మొదట డెహ్రాడూన్‌లోని ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స పొందాడు. ఆ తర్వాత %దీజజ×% ప్రత్యేక ఏర్పాట్లతో ముంబైకి తరలించి, స్పెషలిస్ట్ కన్సల్టెంట్ల సహాయంతో చికిత్స అందించబడింది.అతని కుడి మోకాలిలోని మూడు స్నాయువులు పూర్తిగా దెబ్బతిన్నాయి, దాంతో అతనికి పునర్నిర్మాణ శస్త్రచికిత్సలు చేయాల్సి వచ్చింది. తర్వాత బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో (%చీజూ%) పునరావాస కార్యక్రమం కొనసాగించాడు. కోలుకునే క్రమంలో ఫిజియోథెరపిస్టులు, ట్రైనింగ్ నిపుణులు, %దీజజ×% వైద్య బృందం అతనికి అద్భుతమైన సహాయాన్ని అందించారు.సుదీర్ఘ విరామం అనంతరం రిషబ్ పంత్ ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున మైదానంలోకి అడుగుపెట్టాడు. ముల్లన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించాడు. అభిమానుల మద్దతుతో, తన ప్రత్యేక బ్యాటింగ్ శైలితో పంత్ మళ్లీ క్రికెట్ ప్రపంచానికి తన శక్తిని రుజువు చేశాడు.ఐపీఎల్ విజయవంతంగా పూర్తి చేసిన పంత్, తొలి అంతర్జాతీయ మ్యాచ్‌గా బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఆడాడు. తన పురోగతి, మానసిక స్థిరత్వాన్ని రుజువు చేస్తూ ఆ మ్యాచ్‌లో సెంచరీ సాధించాడు. అతని ఇన్నింగ్స్ భారత జట్టు 280 పరుగుల తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించింది.రిషబ్ పంత్ ఈ విధంగా క్రికెట్‌కు తిరిగి వచ్చి కౌంటర్-అటాక్ ఆటతీరును కొనసాగించడంతో, అతని అద్భుతమైన తిరిగి రావడం క్రీడా ప్రపంచంలో చర్చనీయాంశమైంది. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా భావించే లారెస్ వరల్డ్ స్పోర్ట్స్ అవార్డులలో 'కమ్‌బ్యాక్ ఆఫ్ ది ఇయర్' విభాగానికి ఎంపిక కావడం అతని శ్రమకు, పట్టుదలకూ ప్రతిఫలంగా నిలిచింది. రిషబ్ పంత్ ప్రయాణం కేవలం ఒక ఆటగాడి గమనమే కాదు, ఒక వ్యక్తి అనుకున్నదానికంటే ఎక్కువగా సాధించగలడని నిరూపించే కథ. అతను ఎదుర్కొన్న శారీరక, మానసిక ఇబ్బందులను అధిగమించి మళ్లీ అత్యున్నత స్థాయిలో క్రికెట్ ఆడడం నిజంగా స్ఫూర్తిదాయకం. అతని రీఎంట్రీ లారెస్ అవార్డు ద్వారా అంతర్జాతీయ గుర్తింపు పొందడం అతని విజయాన్ని మరింత ప్రత్యేకంగా మార్చింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..